

ప్రజాజ్యోతి
# మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట
మంగళవారం 28 అక్టోబర్ 2025
పేజీలు : 10

రాష్ట్ర
పౌర సరఫరాలు శాఖ
మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,
రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి
తుమ్మల నాగేశ్వరరావు

**మహబూబ్ నగర్ అక్టోబర్ 27 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** రానున్న మూడు రోజులు తుఫాను ప్రభావం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర పౌర సరఫరాలు శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు తెలిపారు.

సోమవారం హైదరాబాద్ నుండి ధాన్యం, పత్తి, మొక్క జొన్న, సోయా కొనుగోళ్లు, రానున్న మూడు రోజులు తుఫాను ప్రభావం ఉన్న దృష్ట్యా తీసుకోవాల్సిన చర్యలపై అన్ని జిల్లాల కలెక్టర్లుతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ పకడ్బందీ టీము వర్కుతో రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా కొనుగోలు చేయాలని సూచించారు. తుఫాను తీరం దాటే సమయంలో ఎక్కువ ప్రభావం ఉంటుందని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తూఫాను తీవ్రత తగ్గే వరకు రైతులు కోతలు కొయొద్దని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యం రవాణా చేయాలని ఆదేశించారు. ధాన్యం తడవకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

## తుఫాను ప్రభావం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలి




2లో

అకాల వర్షాలతో
పంట నష్టం వాటిల్లకుండా

## జాగ్రత్తలు పాటించాలి

వంద శాతం ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఓపెన్ చేయాలి

రాబోయే 2 రోజుల పాటు తుఫాను కారణంగా భారీ వర్షాలు కురిసే అవకాశం

2 రోజుల పాటు పంట కోతలు వాయిదా వేసుకోవాలి




2లో

## హజ్రత్ సయ్యద్ షా అహ్మద్ ఖతాల్ హుస్సైని అష్రఫీ జలాలి రహ

551వ ఉర్సు మహోత్సవాలు అంతర్మత సదస్సుతో ప్రారంభం





3లో

## లక్కీడ్రా ద్వారా మద్యం దుకాణాల కేటాయింపు

- కలెక్టర్ నేతృత్వంలో కొనసాగిన ప్రక్రియ - పకడ్బందీ ఏర్పాట్లు చేసిన అధికారులు

- భారీ పోలీసు బందోబస్తు మధ్య ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా కొనసాగిన లక్కీడ్రా




5లో

## తుఫాను ప్రభావం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలి

మహబూబ్ నగర్ అక్టోబర్ 27 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) ఆరుబయట ఉన్న ధాన్యం తడవకుండా రక్షణ చర్యలు తీసుకోవడంతో పాటు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లా సరిహద్దుల్లో ఇతర రాష్ట్రాల నుండి దాన్యం, మొక్కజొన్న, సోయా రాకుండా పటిష్ట పర్యవేక్షణ చేయాలని తెలిపారు. పంటలను మ్యాచింగ్, బ్యాచింగ్ చేయాలని స్పష్టం చేశారు. రైతులు పత్తి పంటను తేమ లేకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, రాబోయే మూడు రోజుల్లో తుఫాన్ ప్రభావం ఉండే అవకాశం ఉందని రైతులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.

వరి పంట సాగు చేసిన రైతులు తుఫాన్ తరువాత పంట కోతలు కోయాలని కోతలు వాయిదా వేయడం వల్ల ధాన్యం పాడవకుండా ఉంటుందని, కోతలు కోయకుండా ఉంటే పంట త్వరగా ఆరడానికి అవకాశం ఉంటుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సరిహద్దు జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం సన్న వడ్ల కు బోనస్ చెల్లిస్తున్నందున ఇతర రాష్ట్రాల నుండి వచ్చి రైతులు మన రాష్ట్రంలో ధాన్యం అమ్మే అవకాశం ఉందని కలెక్టర్లు అప్రమత్తగా వ్యవహరించాలని సూచించారు. ఇది చాలా క్రుషియల్ సమయమని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా 8342 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.రానున్న మూడు రోజుల పాటు జిల్లాలో తుఫాను ప్రభావం ఉన్నందున జిల్లా యంత్రాంగం, ప్రజలు పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు.సోమవారం జిల్లా కలెక్టర్ ఐడిఓసి కార్యాలయంలో దాన్యం, పత్తి, మొక్కజొన్న కొనుగోళ్లు మరియు తుఫాను ప్రభావం దృష్ట్యా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై హైదరాబాద్ నుండి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి శల్ తుమ్మల నాగేశ్వరరావు, సివిస్ రామకృష్ణా రావుతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్కు ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పాల్గొన్నారు. అనంతరం రెవెన్యూ, పౌర సరఫరాలు, పౌర సరఫరాల సంస్థ, వ్యవసాయ, సహకార, డిఆర్డీఓ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి తుఫాను ప్రభావం నేపధ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ మొదటి వారం నుండి ధాన్యం మార్కెట్లోకి రావచ్చని అంచనా దృష్ట్యా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి సన్నద్ధంగా ఉండాలని తెలిపారు.వాతావరణ శాఖ సూచనల మేరకు తుఫాను ప్రభావం ఉన్నందున గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు యంత్రాంగం పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.

రాబోయే రెండు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అలాగే ప్రభుత్వ యంత్రాంగం సూచనలను పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు పాటించవలసిన సూచనలు పై అవగాహన కలిగించేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. రైతు సంఘాలతో సమావేశం నిర్వహించి వారికి ధాన్యం కొనుగోలు లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,నిబంధనలు పై అవగాహన కలిగించాలని అన్నారు. మొక్క జొన్న కొనుగోలు కు మార్క్ ఫెడ్ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. నోటిఫై చేసిన జిన్నింగ్ మిల్లు లో పత్తి కొనుగోలు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, డి ఆర్ డి ఓ నర్సింహులు, జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల సంస్థ డి.ఎం. రవి నాయక్,జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్, జిల్లా సహకార ఆడిట్ అధికారి టైటస్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో పంట నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు పాటించాలి

**వంద శాతం ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఓపెన్ చేయాలి**

**రాబోయే 2 రోజుల పాటు తుఫాను కారణంగా భారీ వర్షాలు కురిసే అవకాశం**

**2 రోజుల పాటు పంట కోతలు వాయిదా వేసుకోవాలి**

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి అక్టోబర్ 27: పత్తి, ధాన్యం, మొక్కజొన్న పంటల కొనుగోలుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన రాష్ట్ర మంత్రులు ఉత్తమ్,తుమ్మల తుఫాన్ కారణంగా కురిసే అకాల వర్షాలతో పంట నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు పాటించాలని రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం హైదరాబాద్ నుంచి పత్తి, ధాన్యం, మొక్క వంటి పంటల కొనుగోలుపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్కు నారాయణ పేట కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ…రాబోయే 2 రోజుల పాటు తుఫాన్ ప్రభావంతో మన రాష్ట్రంలో అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని, జిల్లాలో ఉన్న వరి, పత్తి, మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రాల వద్ద వర్షాల కారణంగా ఎటువంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు పాటిస్తూ చర్యలు తీసుకోవాలని అన్నారు.కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు సిద్ధం చేయాలని అన్నారు. నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం వంద శాతం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఓపెన్ చేయాలని మంత్రి కలెక్టర్ లను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో మౌళిక వసతుల కొరత ఎక్కడైనా ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. రైతులకు ఎక్కడా ఇబ్బంది లేకుండా సజావుగా కొనుగోలు జరిగేలా చూడాలని అన్నారు. పంట కొనుగోలు ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలు, వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు సివిల్ సప్లై కమీషనర్ దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. పంట కొనుగోలు విషయంలో చిన్న తప్పు, అక్రమాలకు కూడా ఆస్కారం లేదని, ఎవరైనా సరే కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు.మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ…

తుఫాన్ ప్రభావంతో రాబోయే 2 రోజుల పాటు తూర్పు తెలంగాణ ప్రాంతంలో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున పంట కోతలు వాయిదా వేయాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. కోతలు చేసిన మొక్కజొన్న, వరి వంటి పంటలు నాణ్యతా ప్రమాణాలు ఉంటే వెంటనే కాంట వేసి కొనుగోలు చేయాలని, పంట తరలింపుకు వాహనాల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. మార్కెట్ కు చేరిన పంట అకాల వర్షాలకు తడవకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు సిద్ధం చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వంతో చర్చించామని నిజామాబాద్, ఆదిలాబాద్ ప్రాంతాలలో సోయాబీన్ పంటను కొనుగోలుకు సైతం కేంద్రాలు ఏర్పాటు చేయాలని సంబంధిత కలెక్టర్ లకు మంత్రి తెలిపారు.వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా రైతుల కల్లాల వద్ద తేమ శాతం పరిశీలించి నాణ్యత ప్రమాణాలు ఉంటేనే కొనుగోలు కేంద్రాలకు పంట తీసుకుని వచ్చేలా చూడాలని అన్నారు. రైతులకు నష్టం కలగవద్దు అని పంటలను మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని, బోర్డర్ జిల్లాలో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి మన దగ్గర పంట అమ్ముకోకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు.సీఎస్ కె. రామకృష్ణారావు మాట్లాడుతూ….

ధాన్యం, పత్తి, మొక్కజొన్న పంటలను రైతుల దగ్గర నుంచి ప్రభుత్వం మద్దతు ధర అందించి పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తుందని అన్నారు. రాబోయే 45 రోజుల నుంచి 2 నెలల కాలంలో ధాన్యం కొనుగోలు ఉధృతంగా జరగనున్నదని, అధికారులు అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటూ సజావుగా కొనుగోలు జరిగేలా చూడాలని అన్నారు. రాబోయే 2 నుంచి 3 రోజుల పాటు ఏపిలో వస్తున్న తుఫాన్ ప్రభావం మన రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలపై అధికంగా పడే అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాల వద్ద పంట నష్టం కాకుండా జాగ్రత్త పడాలని సీఎస్ సూచించారు.వీసీ అనంతరం కలెక్టర్ సిక్తా పట్నాయక్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ వానాకాలం పంట కోతలు ప్రారంభమై ధాన్యం కొనుగోలు చేస్తున్న నేపథ్యంలో రైస్ మిల్లర్ల దగ్గరనుంచి బ్యాంకు గ్యారంటీలను సేకరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం బ్యాంకు గ్యారంటీలు లేకుండా ధాన్యం అలాట్మెంట్ చేయవద్దని అన్నారు. జిల్లాలో నవంబర్ 1 నాటికి పంట కొనుగోలు కేంద్రాలను వంద శాతం ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు

క్షేత్రస్థాయిలో విధుల్లో ఉంటూ, అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. ముఖ్యంగా రెవెన్యూ, పోలీస్, వైద్యారోగ్య, ఇరిగేషన్, విద్యుత్, పంచాయతీ రాజ్, రోడ్లు-భవనాల శాఖలు, విపత్తు నిర్వహణ సంస్థలు రాబోయే రెండు రోజుల పాటు అప్రమత్తంగా ఉంటూ, క్షేత్రస్థాయిలో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు తలెత్తితే వెంటనే సమాచారం అందించాలన్నారు. ప్రజలు అత్యవసర పరిస్థితులు ఏర్పడితే కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ కు సమాచారం అందించవచ్చని కలెక్టర్ సూచించారు.

అంతకు ముందు వీసీ లో కలెక్టర్ జిల్లాలో వరి కొనుగోలు కేంద్రాల పర్యవేక్షణ కు రెగ్యులర్ జిల్లా సహకార అధికారినీ నియమించాలని మంత్రిని కోరారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, డి ఏ ఓ జాన్ సుధాకర్, ఆర్డీవో మేఘా గాంధీ, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ సైదులు, సివిల్ సప్లై అధికారి బాల్ రాజ్, జిల్లా మార్కెటింగ్ అధికారిని బాలామణి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కి 45 పిర్యాదులు

మహబూబ్ నగర్ అక్టోబర్ 27 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎన్.ఐ.సి.కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ లు ప్రజావాణి కార్యక్రమం లో ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజావాణి లో 45 ఫిర్యాదులు వచ్చినట్లు సంబంధిత అధికారులు ఫిర్యాదులు పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## బావిలో పడి వృద్ధురాలు మృతి



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 27:** జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం వల్లూరు గ్రామానికి చెందిన తిరుపాలమ్మ 70 సం" ఆ మెకు గత కొంత కాలం నుండి మతిస్థిమితం సరిగా లేక కళ్ళు కూడా సరిగా కనపడవు 26-10-25 రోజు రాత్రి 7 గంటలకు వల్లూరు గ్రామంలోనే రామచంద్రమ్మ ఇంటికి వెళుతున్నానని చెప్పి కొడుకులకు చెప్పి వెళ్లడం జరిగిందని 27-10-25 ఉదయం 9:30 సమయంలో ఊరిలో ఉన్న బావిలో పడింది కుర్వ మలయ్య చెప్పడంతో వెంటనే అక్కడ కి వెళ్లి చూడగా బావిలో తేలాడుతూ ఉంది వెంటనే ఒడ్డుకు తీసి గద్వాల గవర్నమెంట్ హాస్పటల్ కి తరలించడం జరిగింది.అక్కడ డాక్టర్లు పరీక్షించి అప్పటికే చనిపోయిందని తెలపడం జరిగింద ని సాయి రెడ్డి తిక్క రెడ్డి తెలిపారు. సాయి రెడ్డి అమ్మ చనిపోయిన విషయంలో వారి ఫిర్యాదు మేరకు ఎలాంటి అనుమానం లేదు మా అమ్మకు కళ్ళు సరిగా కనపడక మతిస్థిమితం సరిగా లేక బావిలో పడినట్లు తెలిపారని కోదండపురం ఎస్ఐ పి.మురళి తెలిపారు.

## ప్రజావాణిలో 16 ఫిర్యాదులు స్వీకరణ

**గద్వాల అక్టోబర్ 27(ప్రజా జ్యోతి ప్రతినిధి):** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి 16 మంది పిర్యాదుదారులు వివిధ సమస్యలపై నేరుగా జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఫిర్యాదులు అందించారు. అలాగే అక్కడే ఉన్న డి.ఎస్పీ వై.మొగిలయ్య, అలంపూర్,గద్వాల సర్కిల్ అధికారులకు ఆయ పరిధిలో నీ ఫిర్యాదుల పై ఎలాంటి చర్యలు తీసుకున్నారో అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్బంగా ఫిర్యాదుదారులకు న్యాయం జరుగుతుందనే బరోసాను కలిగించే విధంగా జిల్లా ఎస్పీ చర్యలు తీసుకోవడంపై వచ్చిన ఫిర్యాదుదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.సోమవారం ప్రజావాణిలో మొత్తం 16 ఫిర్యాదులు వచ్చాయి.వీటిలో భూ వివాదాలకు -04,కుటుంబ తగాదాలకు సంబందించి -01,గొడవలకు సంబంధించి - 09,ఇతర అంశాలకు సంబంధించి -02 పిర్యాదులు వచ్చాయని తెలిపారు.

## "చిన్నంబావి ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన యస్. ఆదర్శ గౌడ్



**చిన్నంబావి,మండలం అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి)** చిన్నంబావి మండల నూతన మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా (ఎంపీడీవో) యస్.ఆదర్శ గౌడ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ విధులు నిర్వహించిన ఎంపీడీవో రమణ రావు బదిలీపై జోగులాంబ గద్వాల జిల్లాకు వెళ్లారు.మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నూతన ఎంపీడీవో ఆదర్శ గౌడ్ అధికారికంగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్‌లోని కస్టమ్స్ కార్యాలయంలో జీఎస్టీ విభాగంలో ఉద్యోగం చేస్తూ, గ్రూప్-1 పరీక్షలకు సిద్ధమై, గ్రూప్ పరీక్షల ద్వారా ఎంపీడీవో హోదా సాధించిన ఆయనకు ఇది తొలి పోస్టింగ్. ఎంపీడీవో ఆదర్శ గౌడ్ మాట్లాడుతూ, మండలంలోని అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయడమే తన లక్ష్యమని తెలిపారు. గ్రామాలలో పారిశుధ్యం, త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని, ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.కార్యక్రమంలో మండల అధికారులు, ఎంపీఓ రామస్వామి, ఏపీ ధనుంజయ రాజు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ఉపాధి హామీ సిబ్బంది పాల్గొని నూతన ఎంపీడీవోకు శుభాకాంక్షలు తెలిపారు.

# హజ్రత్ సయ్యద్ షా అహ్మద్ ఖతాల్ హుసైని అష్రఫీ జలాలి రహ

### 551వ ఉర్సు మహోత్సవాలు అంతర్మత సదస్సుతో ప్రారంభం

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి)**

మహబూబ్‌నగర్ ఎంపీ డి.కె.అరుణ, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్, ఇతర మత నాయకుల పాల్గొని నారాయణపేట జిల్లా కేంద్రంలోని కొల్లంపల్లిలో ఉన్న హజ్రత్ సయ్యద్ షా అహ్మద్ ఖతాల్ హుసైని (రహ్) దర్గా వద్ద 551వ వార్షిక ఉర్సు మహోత్సవాలు అష్రఫియా ఎడ్యుకేషనల్ సొసైటీ, కొల్లంపల్లి ఆధ్వర్యంలో జరిగిన 25వ ఆల్ ఇండియా అంతర్మత సదస్సుతో ప్రారంభమయ్యాయి. ఈ సమావేశానికి జలాలియా గోగి షరీఫ్ బార్గా సజ్జాదానశీన్ సయ్యద్ షా కలీం ఉల్లా హుసైని అధ్యక్షత వహించగా, కొల్లంపల్లి బార్గా ఖతాలియా సజ్జాదానశీన్ మఖ్దూమ్ ఖాజా సయ్యద్ షా జలాల్ హుసైని అష్రఫీ జలాలి పర్యవేక్షణలో నిర్వహించారు.
ఈ సదస్సులో ముఖ్య అతిథులుగా మహబూబ్‌నగర్ ఎంపీ డి.కె.అరుణ, నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్, మౌలానా అబ్దుల్ నాసిర్ మజాహిరీ, మౌలానా అబ్దుల్ కావీ హసామీ, మౌలానా సయ్యద్ షా ముస్తఫా ఖాదరీ, మౌలానా రియాజ్ అహ్మద్ (హైదరాబాద్), మహదేవ్ అక్కమాజీ ఎమ్మెల్యే మక్తల్ రామమోహన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి ఎం.ఏ. రషీద్, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి మహ్మద్ ఖలీల్, డిఎఫ్ఓ రెహ్మాన్, మునీ డిస్ట్రిక్ట్ కోర్ట్ ఏఓ, రతంగ్ పాండు రెడ్డి, సత్య యాదవ్, సుదర్శన్ రెడ్డితో పాటు అనేక రాజకీయ, సామాజిక, మత నాయకులు, వివిధ మతాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు.
మాట్లాడిన వక్తలు జిల్లా స్థాయిలో ఇలాంటి విశాలమైన కార్యక్రమాల నిర్వహణ మంచి పరిణామమని తెలిపారు. అన్ని మతాల బోధన ఒక్కటేనని, భిన్న మతాల వారు ఐక్యంగా జీవించాల్సిన అవసరాన్ని సూచించారు.
జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ ు "భారత రాజ్యాంగం ప్రకారం అందరూ సమానులు, ఎవరూ ఎక్కువా తక్కువా లేరు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, పరస్పర గౌరవం నెలకొల్పేందుకు ఇలాంటి అంతర్మత సదస్సులు అత్యంత అవసరం. వివిధ మతాల ప్రజల మధ్య ఐక్యత, సహకారంతోనే జిల్లా అభివృద్ధి సాధ్యమవుతుంది. ప్రతి పౌరుడు శాంతి, సామరస్యాన్ని కాపాడే బాధ్యతతో ముందుకు రావాలి" అని అన్నారు.
**జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ...** "మెరుగైన సమాజ నిర్మాణానికి ప్రతి వ్యక్తి కులమతాలకు అతీతంగా కృషి చేయాలి. సమాజంలో అందరూ ఐక్యంగా జీవిస్తూ విద్య, ఆరోగ్య రంగాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి. ప్రతి వ్యక్తిలో ఆధ్యాత్మికత, భక్తి భావం పెంపొందించుకోవాలి. ఇలాంటి అంతర్మత సదస్సులు వెనుకబడిన ప్రాంతాల్లో నిర్వహించడం ద్వారా విద్య, ఆరోగ్యం, సామాజిక చైతన్యాన్ని పెంచవచ్చు" అని తెలిపారు.
ఆమె ఇంకా అన్నారు "భారతదేశం ప్రజాస్వామ్య దేశం. మనం ఈ దేశంలో నివసించే ప్రతి ఒక్కరి మత విశ్వాసాలను గౌరవించాలి. ఇదే సూఫీ సంతుల తత్త్వం. ప్రేమ, సౌభ్రాతృత్వం ఈ బోధనల ద్వారా వ్యాప్తి చెందింది. ఈ ప్రేమ సందేశాన్ని నిలబెట్టుకోవాలి."
తదుపరి వక్తలు సయ్యద్ షా జలాల్ హుసైని అష్రఫీ జలాలి సజ్జాదానశీన్ బార్గా ఖతాలియా కొల్లంపల్లి ఇచ్చిన సందేశాన్ని కొనియాడుతూ ు "భారతదేశంలో వివిధ మతాల ప్రజలు ఐక్యతతో జీవించడం ఈ దేశపు గుర్తింపు. ఒకరికొకరు సహాయం చేయడం నిజమైన మానవత్వం. ఎలాంటి మతం ద్వేషాన్ని నేర్పదు. అవలియాల దర్గాలు ప్రేమ, మానవత్వ బోధన కేంద్రాలు. ఇక్కడ ప్రతి మతస్థుడు సమానంగా హాజరవుతాడు" అని తెలిపారు.
వక్తలు ఇలాంటి కార్యక్రమాల ద్వారా హిందూ-ముస్లిం ఐక్యత బలపడుతుందని అన్నారు. భారతదేశంలో వివిధ మతాల ప్రజలు నివసించడం ఈ దేశపు గర్వకారణమని తెలిపారు.
సదస్సు చివరగా వక్తలు సయ్యద్ షా జలాల్ హుసైని అష్రఫీ జలాలి సజ్జాదానశీన్ బార్గా ఖతాలియా కొల్లంపల్లి గారికి అభినందనలు తెలుపుతూ, ప్రజల్లో ఐక్యత సందేశాన్ని విస్తరించినందుకు ప్రశంసించారు.
చివరగా మఖ్దూమ్ ఖాజా సయ్యద్ షా జలాల్ హుసైని అష్రఫీ జలాలి సజ్జాదానశీన్ మరియు డాక్టర్ మౌలానా సయ్యద్ అహ్మద్ హుసైని అష్రఫీ జలాలి (జానషీన్ బార్గా ఖతాలియా కొల్లంపల్లి) చేతుల మీదుగా అతిథులకు గుల్పోషీ చేశారు.
సదస్సు ప్రారంభంలో హాఫిజ్ అబ్దుల్ ఖాదర్ ఖురాన్ పఠనం చేశారు. మదర్సా దారుల్ ఉలూమ్ అష్రఫియా కొల్లంపల్లి విద్యార్థులు విద్యా ప్రదర్శన చేశారు. కార్యక్రమానికి అడ్వొకేట్ అబ్దుల్ సలీమ్ నిర్వాహకుడిగా వ్యవహరించారు.
ఈ కార్యక్రమంలో మొహమ్మద్ షఫీ చాంద్, అమీరుద్దీన్ అడ్వొకేట్, మొహమ్మద్ తకీ చాంద్, మొహమ్మద్ తాజుద్దీన్, డాక్టర్ తబ్రేజ్ హుసైన్ తాజ్, మొహమ్మద్ జాఫర్ తాజ్, అబ్దుల్ హాఫీజ్, బాబూ బందే అలీ, ఇమ్రాన్ అష్రఫీ, ఆరిఫ్ ఖాదరీ, ఫజల్ అహ్మద్ కొల్లంపల్లి, ఘౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన మండల విద్యాధికారి ఇమ్మానుయేలు



**కొల్లాపూర్ అక్టోబర్ 27 ప్రజా జ్యోతి.**
అక్కడ ఆ పాఠశాలలో పరీక్షలు రాస్తున్ విద్యార్థులు విద్యార్థులను ఎస్.ఎ.1 పరీక్ష సిలబస్ పూర్తి అయినదా సిలబస్ లో నుండి ప్రశ్నలు వచ్చాయా? అని వారిని అడగడం జరిగింది. విద్యార్థులు సిలబస్ లో నుండి వచ్చాయని సమాధానం ఇచ్చారు. అక్కడి పాఠశా ల రిజిస్టర్స్ మరియు మిడ్డే మిల్ జిస్టర్, ఉపాధ్యాయుల ఎఫ్ ఆర్ ఎస్.అటెండెన్స్, లీవ్ లెటర్స్ ను, ఎస్.ఎ.1 మొదటి రోజు అయినా పరీక్ష దిద్దినపత్రాలను పరిశీలించనైనది.పరీక్షలకు గైర్హాజరైన విద్యార్థిని విద్యార్థులను ఫోన్ ద్వారా పిలిచి వారికీ పరీక్షలు నిర్వహించమని, పరీక్షలకు గైర్హాజరు కాకుండా చూసుకోవాలని సూచించారు. మిడ్డే మిల్ వంటన్ని పరిశీలించి శుభ్రమైన వంట విద్యార్థులకు అందించమని సూచించారు.అటు తరువాత జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ పాఠశాలను విజిట్ చేయనైనది. ఎస్.ఎ.1 పరీక్షలు వ్రాసిన విద్యార్థినీలతో మంచిగా చదువుకోవాలని, తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు, మంచి పేరు తేవాలని వారితో కొంతసేపు ఇంటరాక్టివ్ అయి మీరు ప్రతి ఒక్కరు కూడా లొ 10/10 గ్రేడ్ సాధించాలని, కొల్లాపూర్ మండల పేరుతేవాలని, దానికి సాధనతో కూడిన చదువు అవసరం. ముఖ్యంగా దీనికి ఒక ప్రణాళికతో చదవాలి. అప్పుడే మనం అనుకున్నది సాధించగలుగుతాము. ఇష్టమైన దానికి గోల్ కొంత కష్టపడి చదివి, గొప్ప ఉద్యోగాలు పొందండి. అని విద్యార్థి నీలకు సూచించారు. ఇంకార్యక్రమములో. పాఠశాల జి.హె.ఎం.వనజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మద్దూరు నూతన ఎంపీడీఓగా వి. శ్రీధర్



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి అక్టోబర్ 27:మద్దూరు మండల నూతన ఎంపీడీఓగా వి.శ్రీధర్ సోమవారం రోజు బాధ్యతలు స్వీకరించారు. గతంలో కోస్గి మండల ఎంపీడీఓగా విధులు నిర్వహించిన ఆయన సోమవారం రోజు మద్దూరు మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిషత్ ఉద్యోగులందరూ సమన్వయంతో,బాధ్యతాయుతంగా పనిచేయాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని" తెలిపారు. ఇక్కడ విధులు నిర్వహించిన ఎంపీడీఓ రహమత్ అలీ హైదరాబాదుకు అసిస్టెంట్ హౌసింగ్ మేనేజర్ గా బదిలీ అవ్వడం జరిగింది.

## మద్దూర్ లో వివిధ దుకాణాలను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

### కుళ్ళిన మాంసం అమ్మితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం:మున్సిపల్ కమిషనర్

### రోడ్ల పైన దుకాణాలు,వాహనాలు కానీ పెట్టారాదు






నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి అక్టోబర్ 27: మద్దూరు మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో సోమవారం రోజు వివిధ షాపులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ అకస్మాత్తుగా తనిఖీలు నిర్వహించారు. రోడ్డుకి ఇరువైపులా ఉన్న పండ్ల బండ్లను మరియు పూల దుకాణాలను తొలగించడం జరిగింది. ఈ క్రమంలో మదీనా మటన్ సెంటర్లో చిన్న మేక పిల్లలను కోయడం గుర్తించి,ఆ షాపును సీజ్ చేశారు. షాప్‌లో ఉన్న మటన్‌తో పాటు సామాగ్రిని కూడా సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు. పట్టణంలోని అన్ని మటన్, చికెన్ వ్యాపారులకు హెచ్చరికలు జారీ చేసిన మున్సిపల్ కమిషనర్ చిన్న మేక పిల్లలను కోయడం నిబంధనలకు విరుద్ధమని స్పష్టం చేశారు. షాపులను పరిశుభ్రంగా ఉంచాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ తనిఖీలో శానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రేవల్లి మండల నూతన ఎంపీడీవో గా ఆలీ కీర్తన



**రేవల్లి , అక్టోబర్ 27( ప్రజా జ్యోతి):** వనపర్తి జిల్లా రేవల్లి మండలానికి నూతన ఎంపీడీవో గా ఆలీ కీర్తన సోమవారం బాధ్యతలు స్వీకరించారు అనంతరం ఆమె మాట్లాడుతూ మొదటగా ఇరిగేషన్ డిపార్ట్మెంట్ మిర్యాలగూడ నల్లగొండ జిల్లాలో ఆ తర్వాత గ్రూప్ 4 లో జూనియర్ అసిస్టెంట్ గా మూడవసారి గ్రూప్ 1 ఎంపిక ద్వారా రేవల్లి ఎంపీడీవో గా సోమవారం బాధితులు చేపట్టానని ఆమె తెలిపారు.

# మాదకద్రవ్యాల నిషేధాన్ని పగడ్బందీగా అమలు చేయాలి: జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను




**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి అక్టోబర్ 27:** నారాయణపేట జిల్లాలో మాదకద్రవ్యాల నిషేధాన్ని పగడ్బందీగా అమలు చేయాలని, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని విసి హాల్ లో మాదకద్రవ్యాల నిషేధం(యాంటీ నార్కోటిక్)పై ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం డ్రగ్స్ విషయంలో సీరియస్ గా ఉందని, నార్కోటిక్స్ డ్రగ్స్ సరఫరాను నియంత్రించడానికి, డ్రగ్స్ మూలాన్ని తగ్గించడానికి డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. జిల్లాలో గంజాయి సాగు జరగకుండా వ్యవసాయ శాఖ అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. ఆదేశించారు. యాంటీ డ్రగ్ కమిటీల నేతృత్వంలో మాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో డి.ఎస్.పి నల్లపు లింగయ్య జిల్లాలో గంజాయి కేసుల వివరాలను వెల్లడించారు. పోలీసు శాఖ తరపున జూనియర్, డిగ్రీ కళాశాలలలో పాటు మిగతా విద్యా సంస్థలలో కూడా డ్రగ్స్ నిషేధంపై విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రామచందర్ నాయక్, ఆర్టీవో మేఘా గాంధీ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, డీ.ఐ.ఈ.వో సుదర్శన్, వైద్య శాఖ అధికారి బిక్షపతి, కలెక్టరేట్ సీ సెక్షన్ అధికారిని అఖిల ప్రసన్న పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకులు సబ్సిడీ విత్తనాలపై దోపిడీ రాజకీయాలు

### సబ్సిడీ విత్తనాలను అధికారులు పంపిణీ చేసేది.

### అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్లు ఉన్నది.

### కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం

### భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు కేతూరి నారాయణ.



**కొల్లాపూర్ అక్టోబర్ 27 ప్రజా జ్యోతి.** పట్టణ కేంద్రం ప్రెస్ క్లబ్ భవనం లో ప్రింట్ మీడియా సమక్షంలో మాట్లాడుతున్న బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కేతూరి నారాయణ.

కేంద్ర ప్రభుత్వం, నూనె గింజల ఉత్పత్తి పెరిగితే, రైతులకు ఆదాయంతో పాటు, పేద ప్రజలకు వంటనూనె ధరలు అందుబాటులో ఉంటాయనే ఉద్దేశంతో 100% సబ్సిడీతో 100 జిల్లాలకు వేరుశనగ విత్తనాలను పంపిణీ చేసినది కేంద్ర ప్రభుత్వం. అందులో భాగంగా నాగర్ కర్నూలు జిల్లా%ం% మరియు పెద్దకొత్తపల్లి మండలంలో కూడా అడవి తల్లి ఎఫ్. పీ . ఓ.ద్వారా పంపిణీ జరగవలసిన విత్తనాలను.

స్థానిక మంత్రి జూపల్లి కృష్ణారావు అనుచరుల సబ్సిడీ విత్తనాలలో జోక్యంతో చేసుకొని పంపిణీ పక్కదారి పట్టించేందుకు చేస్తున్నారని మాట్లాడారు.

6 గ్యారంటీలు ప్రజలకు అందించలేక, రైతులకు, ప్రజలకు ముఖం చూపించలేకపోతున్న కాంగ్రెస్ పార్టీ లీడర్లకు ఇదో అవకాశంగా మారింది. దీనిని భారతీయ జనతా పార్టీ ఖండిస్తుంది,

అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్టు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన 100% సబ్సిడీ వేరుశనగ విత్తనాలను, కాంగ్రెస్ పార్టీ విత్తనాలపై చేస్తున్న అవినీతిని అరికట్టేందుకు భారతీయ జనతా పార్టీ రైతుల పక్షాన మాట్లాడుతుంది. రైతులకు అవి అందకుండా ఆ పార్టీ కార్యకర్తలకు, మండల స్థాయి లీడర్లకు పంచుకొని, మిగతావి అమ్ముకున్నారు.

దోపిడీలో భాగంగానే పంపిణీ కేంద్రం వద్ద రెండు మూడు రోజులుగా పడిగాపులు కాస్తున్న రైతుల నోట్లో మట్టి కొట్టి, వారి కండ్లు కప్పి, వ్యవసాయ అధికారులతో కుమ్మక్కై మండల కాంగ్రెస్ నాయకులు, జూపల్లి అనుచరులు, అధికార మదంతో కేంద్రం నుంచి అక్రమంగా లారీలతో వేరుశనగ విత్తనాలను తరలించి తన సొంత ఇంటి వద్ద తన అనుచరులకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పంచుకున్నారు.

భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కేతూరి నారాయణ రాష్ట్ర ప్రభుత్వంపై డిమాండ్ చేశారు. అంతటితో ఆగకుండా వందల మంది రైతుల ఆధార్ కార్డులు, పాసుబుక్కులు జిరాక్సులు పెట్టి దొంగ లిస్టులు రాయించి వందలకొద్ది క్వింటాళ్లు దోచుకుపోయారు. అని రాష్ట్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. రైతులకు పంచకుండా మీరు పక్కదారి పట్టించడం వల్లే, కేంద్రంల వద్ద రెండు మూడు రోజులుగా పడిగాపులు కాస్తున్న అసలైన రైతులు అసహనానికి లోనై రోడ్డుపై రైతులు బటాయింపులు, రైతులకు మద్దతుగా భారతీయ జనతా పార్టీ ఉంటుంది. పక్కదారి పట్టిన లారీ వేరుశనగ సంచులను అసలైన రైతులకు పంపిణీ చేసేవరకు భారతీయ జనతా పార్టీ రైతుల పక్షాన కొట్లాడుతూనే ఉంటది. మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే, బిజెపిని బద్నాం చేయడం కాకుండా చేసిన ఆరోపణలపై, అధికారంలో ఉన్న మీరు పై అధికారితో నిష్పక్షపాత విచారణ చేయించి మీ చిత్తశుద్ధి నిరూపించుకోవాలి.

కార్యక్రమంలో. మండల నాయకులు. బిజెపి పార్టీ మాజీ మండల అధ్యక్షులు తమటం సాయి కృష్ణ గౌడ్. ప్రధాన కార్యదర్శి శేఖర్. రమేష్. భరత్. శేఖర్ రావు. కురుమూర్తి. తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు నిస్వార్థంగా సేవలందించాలి'జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్




# వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనది

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి అక్టోబర్27:** వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని, ఆ వృత్తిలో పేద ప్రజలకు బాధ్యతగా సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. నారాయణపేట జిల్లా/ మండలంలోని అప్పక్ పల్లి వద్ద గల ప్రభుత్వం మెడికల్ కళాశాల / హాస్పిటల్ లో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంపత్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ మెడికల్ కాలేజ్‌లో ఎమ్ బి బి ఎస్ 2025%-%2026 బ్యాచ్ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన "ఓరియెంటేషన్ డే అండ్ వైట్ కోట్ సెర్మనీ" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మీరు పవిత్రమైన వృత్తిలో కొనసాగుతున్నారు దానిని పవిత్రంగా భావిస్తూ ఉద్యోగ ఉద్యోగ బాధ్యత నిర్వహించాలని తెలిపారు. ఎంబిబిఎస్ పూర్తయిన తర్వాత గ్రామాలలో వైద్య సేవలు అందించి బీద ప్రజలకు అండగా ఉండి, వారికి భరోసా కల్పించాలని ఆమె సూచించారు. నేడు మీరంతా వైద్య వృత్తి చేపట్టడానికి, ఇంత ఉన్నత స్థాయిలో రావడానికి ముఖ్యమైన వ్యక్తులు తల్లిదండ్రులు అని, వారి గౌరవం ఏ మాత్రం తగ్గకుండా ఆ గౌరవం ఉన్నత స్థాయిలో ఉండే విధంగా చూసుకుంటూ ఎంబిబిఎస్ పూర్తి చేయాలని చెప్పారు. మీరు ధరించే వైట్ కోట్ శాంతికి, స్వచ్ఛతకు చిహ్నాలు అని అంతే స్వచ్ఛమైన మనసులతో ఉంటూ వైద్య సహాయం కోసం వచ్చిన రోగులకు పూర్తిస్థాయిలో చేయూతను అందించాలని కలెక్టర్ కోరారు.

**కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ...**

తెల్లని కోటు కేవలం ఒక దుస్తువు కాదని, అది సేవ, బాధ్యత, కర్తవ్య నిబద్ధతకు ప్రతీక అని పేర్కొన్నారు. వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదిగా, సమాజానికి మార్గదర్శకమైనదిగా ఉండాలని విద్యార్థులు గుర్తుంచుకోవాలని సూచించారు. విజ్ఞానం తో పాటు మానవత్వం కలగలిపిన వైద్యులుగా ఎదగాలని, క్రమశిక్షణ, నిజాయితీ, దయ అనే విలువలను ఎల్లప్పుడూ కాపాడుకోవాలని ప్రజలకు మంచి సేవలు అందించాలని ఎస్పీ తెలిపారు.విద్యార్థులు ఎలాంటి చెడు అలవాట్లకు బానిస కాకుండా ఉండాలని సూచించారు ముఖ్యంగా డ్రగ్స్ ర్యాగింగ్ వంటి అలవాట్లకు అలవాటు పడితే మీరు వాటికి పూర్తిగా బానిసలు అవుతారని, మీ జీవితం




ఆగమ్య గోచరంగా మారుతుందని చెప్పారు. డ్రగ్స్ గాని లేదా ర్యాగింగ్ వంటి కార్యక్రమాలు చేసిన విద్యార్థులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఈ విషయాలను గమనించి చెడు సావాసమునకు చెడు స్నేహానికి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. మెడికల్ కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ సంపత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ.. విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా విద్య పైనే ఏకాగ్రత పెట్టీ ఉన్నత స్థాయిలో ఉత్తీర్ణులు అయ్యేందుకు ప్రయత్నం చేయాలన్నారు. ఎవరైనా చెడు అలవాటులకు బానిసలు అయినట్టు తెలిసినా, ఏ విద్యార్థినైనా ఇతర విద్యార్థులు ర్యాగింగ్ పాల్పడినా సంబంధిత డిపార్ట్మెంట్ విభాగ అధిపతులకు తెలియపరిస్తే వారిపైన శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తల్లి దండ్రులు కూడా మీ పిల్లలు ఎలా చదువుతున్నారు? లేదా? ఇతరత్ర కార్యక్ర మంలో పైన ఏమైనా శ్రద్ధ పెడుతున్నారా ? వయసు ప్రభావం వంటి విషయాల పైన ఎప్పటికప్పుడు సమాచారం సేకరిస్తూ వారికి తగు సూచనలు సలహాలు అందించడం ద్వారా వారు ఉన్నత స్థాయిలో చేరుకోవ డానికి మీరు కూడా దోహద పడిన వారవుతారని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. మెడికల్ కళాశాల/జిల్లా ఆస్పత్రి అభివృద్ధికి సహకరించిన, సహకరిస్తున్న జిల్లా కలెక్టర్ కు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రత్యేక కృత్ఞతలు తెలిపారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్ర మోహన్ , వైస్ ప్రిన్సిపాల్ డా. కిరణ్ ప్రకాష్, డిప్యూటీ సూపరింటెండెంట్ డా.ఆదిత్య, ఆర్ ఎంవో డా.రాఘవేందర్ , అన్ని శాఖల హెచ్ ఓ డి లు, వైద్య విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సంజీవ్ ముదిరాజ్ కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే యెన్నం



**మహబూబ్ నగర్ అక్టోబర్ 27 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** మహబూబ్ నగర్ డిస్ట్రిక్ట్ క్లబ్ ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా విజయం సాధించిన టి పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. డిస్ట్రిక్ట్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన అనంతరం తొలిసారిగా ఎమ్మెల్యేని కలిసిన సంజీవ్ ముదిరాజ్ ను ఎమ్మెల్యే శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా క్లబ్ ను రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని, సభ్యుల సౌకర్యార్థం జిల్లా క్లబ్ లో అన్ని సౌకర్యాలు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన సంజీవ్ ముదిరాజ్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్, గోనెల శ్రీనివాస్ ముదిరాజ్, పులిజాల రవికిరణ్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

## కొడుకు చేతిలో తల్లి దారుణ హత్య

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి అక్టోబర్27:** నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండలం లోని గోకుల్ నగర్ గ్రామంలో వింత సంఘటన చోటు చేసుకుంది.కొడుకు చేతిలో తల్లి హత్యకు గురైన సంఘటన కొత్త పల్లి మండలంలో చోటుచేసుకుంది. కొత్తపల్లి మండలం గోకుల్ నగర్ గ్రామానికి చెందిన చాకలి భీమమ్మ భర్త పేరు మొగులప్ప వయసు 58 సంవత్సరాలు. ప్రస్తుతం తన చిన్న కొడుకు అయినా రామకృష్ణతో కలిసి గోకుల్ నగర్ లో ఉన్న తన ఇంటిలో నివాసం ఉంటుంది.సోమవారం రోజు ఉదయం ఐదు గంటలకు తన ఇంటిలో శవం అయి ఉండగా తన రెండో కొడుకు అయినా గోపాల్ చూసి తన తమ్ముడు రామకృష్ణ కొట్టి చంపాడు అనే ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.

# లక్కీ డ్రా ద్వారా మద్యం దుకాణాల కేటాయింపు

- కలెక్టర్ నేతృత్వంలో కొనసాగిన ప్రక్రియ
- పకడ్బందీ ఏర్పాట్లు చేసిన అధికారులు
- భారీ పోలీసు బందోబస్తు మధ్య ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా కొనసాగిన లక్కీడ్రా

మహబూబ్ నగర్ అక్టోబర్ 27 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) మద్యం దుకాణాల లైసెన్సుల జారీ కోసం సోమవారం మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో లాటరీ పద్ధతిలో వైన్ షాపుల కేటాయింపునకు లక్కీ డ్రా నిర్వహించారు. కలెక్టర్ నేతృత్వంలో కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా సాఫీగా ఈ ప్రక్రియ కొనసాగింది. నూతన ఎక్సయిజ్ పాలసీ నియమ, నిబంధనలను అనుసరిస్తూ ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పక్కాగా ఏర్పాట్లు చేశారు. ఎక్సైజ్ మహబూబ్ నగర్, నారాయణ పేట జిల్లాలకు 90 మద్యం షాపులకు గాను మొత్తం 2487 దరఖాస్తులు దాఖలయ్యాయి. ఇందులో ఎస్.టి.లకు 3, ఎస్.సి.లకు 10, గౌడ లకు 14 మద్యం షాప్ లు రిజర్వేషన్ కేటాయించారు.

ఒక్కో షాపు వారీగా దాఖలైన దరఖాస్తులకు సంబంధించిన వారిని ఆహ్వానిస్తూ, వారి సమక్షంలో కలెక్టర్ లక్కీ డ్రా తీస్తూ మద్యం దుకాణాల కేటాయింపును ఖరారు చేశారు. లక్కీ డ్రా కోసం వినియోగించిన టోకెన్ లను అందరికీ చూపిస్తూ, పారదర్శకంగా డ్రా నిర్వహించారు. ఎలాంటి అనుమానాలకు ఆస్కారం లేకుండా లక్కీ డ్రా ప్రక్రియ ప్రారంభం నుండి చివరి వరకు ఫొటో, వీడియో చిత్రీకరణ జరిపించారు. పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు హాజరు కావడంతో టోకెన్ కలిగి ఉన్న వారినే లోనికి అనుమతించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా కల్లెక్టర్ కార్యాలయం తో పాటు పరిసర ప్రాంతాల్లోనూ కట్టుదిట్టమైన పోలీసు, ఎక్సైజ్ టాస్క్ పోర్స్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎస్.పి.డి జానకి బందోబస్తు పర్యవేక్షించారు. లక్కీ డ్రాలో అదృష్టం వరించి వైన్ షాపులు కేటాయించబడిన వారు నిబంధనలను అనుసరిస్తూ, లైసెన్స్ ఫీజు రూపేణా నిర్ణీత రుసుము చెల్లించేందుకు వీలుగా వేదిక వద్దనే అవసరమైన ఏర్పాట్లు కల్పించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధాకర్, ఏ. ఈ.ఎస్ నర్సింహ రెడ్డి,మహబూబ్ నగర్ ఎక్సైజ్ సి.. ఐ.వీరా రెడ్డి, జడ్చర్ల సి. ఐ విప్లవ రెడ్డి, కోస్గి సి. ఐ.బాలకృష్ణ,నారాయణ పేట అనంతయ్య,టాస్క్ ఫోర్స్ సి. ఐ కవిత, సి.,ఎస్. ఐ.లు ఇతర అధికారుల పర్యవేక్షణలో మద్యం దుకాణాల కేటాయింపు లక్కీ డ్రా ప్రశాంతంగా కొనసాగింది.